ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి


ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :234 బుధవారం జూన్ 17 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# అవినీతి అక్రమాల అడ్డాకు నిలయంగా మారిన

# కామారెడ్డి జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం








**కామారెడ్డి జిల్లా దోమకొండ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమాలకు అడ్డా ?అధికారులుడాక్యుమెంట్ రైటర్ల దందా బహిర్గతం!కామారెడ్డి జిల్లా దోమకొండ రిజిస్ట్రేషన్ కార్యాలయం అవినీతికి కేంద్రమా?సామాన్య ప్రజలపై దోపిడీ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి?కామారెడ్డి జిల్లా దోమకొండ నియోజికవర్గ పరిధిలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమాల అడ్డాగా మారిందన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నిబంధనలను పక్కన పెట్టి, భారీ మొత్తాల్లో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు!**

(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం కామారెడ్డి జిల్లా దోమకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం):మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా డైరెక్ట్ సేవలు నిలిపివేత? మధ్యవర్తులతో మార్గం సులభం..కార్యాలయానికి నేరుగా వెళ్లిన వారికి పనులు జరగడం లేదని వినిపిస్తున్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. తప్పనిసరిగా ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ల ద్వారా వెళ్లాల్సిందేనన్న పరిస్థితి నెలకొన్నట్లు బాధితులు చెబుతున్నారు.!"ఇది ప్రభుత్వ కార్యాలయమా? లేక మధ్యవర్తుల ఆధీనంలో నడిచే ప్రైవేట్ వ్యవస్థనా?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఆస్తి విలువల ఆధారంగా దందా.. కొందరే కింగ్‌మేకర్లు! రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆస్తి విలువల ఆధారంగా భారీ వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపణలు...?కొద్దిమంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయంపై పూర్తిగా







ఆధిపత్యం చెలాయిస్తూ, అధికారులతో సన్నిహితంగా వ్యవహరిస్తూ వ్యవస్థను నియంత్రిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.సాయంత్రం లెక్కలు.. రోజువారీ వసూళ్ల దందా ?ప్రతి డాక్యుమెంట్‌ను గమనించి, ఏ రైటర్ ద్వారా వచ్చిందో నమోదు చేసి, 'ఫీజు టు ఫీజు' పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. సాయంత్రం సమయంలో ప్రత్యేకంగా వసూళ్ల లెక్కలు వేసి, రైటర్ల నుంచి డబ్బులు సేకరిస్తున్నారని బాధితులు అంటున్నారు. ఇది ఓ పద్ధతిగా కొనసాగుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజా ప్రతినిధుల అండ? సామాన్యులకు న్యాయం ఎక్కడ?కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు రాజకీయ నాయకులతో సన్నిహిత సంబంధాలు పెంచుకుని, అధికారులపై ప్రభావం చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ, న్యాయం కోసం తలుపులు తడుతున్నా ఫలితం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పర్యవేక్షణ ఎక్కడ? వెంటనే విచారణ చేయాలి!ఇన్ని ఆరోపణలు వెలుగులోకి వస్తున్నప్పటికీ, ఉన్నతాధికారుల స్పందన లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇది పర్యవేక్షణ లోపమా? లేక వ్యవస్థాగత వైఫల్యమా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రభుత్వం తక్షణమే స్పందించి, పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.వేచి చూడండి అతి మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :234 బుధవారం జూన్ 17 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## గొర్రెల కాపరులకు న్యాయం చేయాలని బీసీ సంఘాల ధర్నా

- టీడీపీ నేతలపై చర్యలు తీసుకోవాలి
- బాధితులపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్
- ఒంగోలు కలెక్టరేట్ ఎదుట నిరసన



ఒంగోలు,జూన్ 16 (మన ప్రజాప్రతినిధి): బాపట్ల జిల్లా చినగంజం మండలం కొత్త గొల్లపాలేనికి చెందిన గొర్రెల కాపరులపై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ నాయ కులు, యాదవ సంఘాలు, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. బాధితులకు న్యాయం చేయాలని, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్, 139 బీసీ కులాల సంఘాల చైర్మన్ శ్రీనివాసులు, అఖిల భారత యాదవ మహాసభ నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో యాదవులు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్త గొల్లపాలేనికి చెందిన గొర్రెల కాపరులు పొలాల్లో గొర్రెలు మేపుతున్న సమయంలో టీడీపీ నేతలు వారిపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. కులం పేరుతో దూషించడంతో పాటు వారిని స్థానిక టీడీపీ కార్యాలయానికి తీసుకెళ్లి చిత్రహింసలకు గురి చేశారని పేర్కొన్నారు. బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, వారికే న్యాయం చేయకుండా టీడీపీ నేతల ఒత్తిడితో పోలీసులు రివర్స్ కేసులు నమోదు చేశారని విమర్శించారు. ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, బాధిత గొర్రెల కాపరులపై నమోదు చేసిన

2

# పెరుగుతున్న పట్టణీకరణ... తగ్గుతున్న వనరులు



- నగరాల విస్తరణతో సహజ సంపదపై ఒత్తిడి
- నీరు, భూమి, పచ్చదనానికి పెరుగుతున్న ముప్పు
- సమతుల అభివృద్ధే భవిష్యత్తుకు భరోసా

జూన్ 16 (మనప్రజాప్రతినిధి): ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ అభివృద్ధికి సంకేతంగా కనిపిస్తున్నప్పటికీ, అదే సమయంలో సహజ వనరులపై తీవ్ర ఒత్తిడిని సృష్టిస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు వలసలు పెరగడం, పారిశ్రామికీకరణ విస్తరించడం, మౌలిక వసతుల అభివృద్ధి వేగం పెరగడం వల్ల నగరాలు రోజురోజుకూ విస్తరిస్తున్నాయి. ఈ పరిణామం ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నప్పటికీ నీరు, భూమి, గాలి, పచ్చదనం వంటి సహజ వనరుల క్షీణతకు కారణమవుతోంది. ఈ పరిస్థితి భవిష్యత్

2

## కేంద్ర మంత్రితో పవన్ కళ్యాణ్ కీలక భేటీ

- ఏపీ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రశంసలు
- జాతీయ కార్యక్రమానికి ఏపీ వేదిక
- పారదర్శక పాలనపై అభినందనలు



న్యూఢిల్లీ,(మనప్రజాప్రతినిధి): కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో చేపడుతున్న మ్యాజిక్ డ్రెయిన్స్, నీటి తొట్టెల నిర్మాణం వంటి వినూత్న కార్యక్రమాలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిర్వహణ, పారిశుద్ధ్య మెరుగుదలకు ఈ కార్యక్రమాలు

2

## సింగపూర్‌లో 'సీబీఎన్ ఏ 361 డిగ్రీస్' పుస్తకావిష్కరణ

- ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరణ
- దార్శనిక నాయకత్వంపై విశ్లేషణాత్మక గ్రంథం
- అమరావతి విజన్, అభివృద్ధి నిర్ణయాలపై ప్రత్యేక ప్రస్తావన



సింగపూర్, జూన్ 16 (మనప్రజాప్రతినిధి): సింగపూర్‌లో కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'సీబీఎన్ ఏ 361 డిగ్రీస్డ పాలీమ్యాథ్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. రేపటి కోసం దినపత్రిక చీఫ్ ఎడిటర్ శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ రచించిన ఈ పుస్తకాన్ని విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ సత్యనారాయణ ఆంగ్లంలో అనువదించారు. ఈ కార్యక్రమానికి ప్రవాస భారతీయులు, వివిధ రంగాల ప్రముఖులు, సింగపూర్‌లోని తెలుగు సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.చంద్రబాబు నాయుడు రాజకీయ, పరిపాలనా ప్రయాణాన్ని వివిధ కోణాల్లో విశ్లేషిస్తూ ఈ గ్రంథాన్ని రచించినట్లు రచయిత వివరించారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలు, సాంకేతికత వినియోగం, పరిపాలనలో తీసుకొచ్చిన సంస్కరణలు,

2

## హోంమంత్రి అనితకు ఎమ్మెల్యే శ్రావణి మద్దతు

- దిగజారుడు వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే
- మహిళా నాయకత్వానికి అండగా ఉంటామన్న హామీ
- అనుచిత వ్యాఖ్యలకు ప్రజలే సమాధానం



అమరావతి, జూన్ 17 (మనప్రజాప్రతినిధి): రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై జరుగుతున్న విమర్శలు, అనుచిత వ్యాఖ్యలను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తీవ్రంగా ఖండించారు. హోంమంత్రి అనిత ధైర్యం, పట్టుదల రాష్ట్రంలోని మహిళలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఒక ఎస్సీ వర్గానికి చెందిన మహిళగా స్వశక్తితో ఎదిగి, విద్యా రంగంలో ప్రతిభ కనబరిచి, క్రమశిక్షణతో రాష్ట్ర హోంమంత్రి స్థాయికి చేరుకోవడం గొప్ప విషయమని ఎమ్మెల్యే అన్నారు. అనిత సాధించిన

2

## కేంద్ర జలశక్తి మంత్రితో పవన్ కళ్యాణ్ భేటీ

- తాగునీటి ప్రాజెక్టులపై చర్చ
- జల్ జీవన్ మిషన్ పురోగతిపై సమీక్ష
- ఏపీకి సహకారం అందిస్తామని హామీ



న్యూఢిల్లీ, జూన్ 16 (మనప్రజాప్రతినిధి): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న తాగునీటి, పారిశుద్ధ్య కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో జల్ జీవన్ మిషన్ అమలు, గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత తాగునీటి సరఫరా, నీటి వనరుల అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమాల పురోగతిపై పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రికి వివరించారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర సహకారం కొనసాగించాలని కోరారు.అలాగే రాబోయే గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, నదుల పరిరక్షణకు చేపడుతున్న చర్యల గురించి చర్చించారు. నదీ పరిరక్షణతో పాటు పర్యావరణ సమతుల్యతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలను కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్ అభినందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు.రాష్ట్ర అవసరాలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి, ఆంధ్రప్రదేశ్‌కు అవసరమైన

2

# పెరుగుతున్న పట్టణీకరణ....తగ్గుతున్న వనరులు

మెదటి పేజీ తరువాయి

తరాల జీవన ప్రమాణాలపై ప్రభావం చూపే ప్రమాదం కనిపిస్తోంది. ఒకప్పుడు పరిమిత ప్రాంతాల్లో ఉన్న నగరాలు నేడు వందల కిలోమీటర్ల మేర విస్తరిస్తున్నాయి. కొత్త కాలనీలు, వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలు, రహదారులు, ఫ్లైఓవర్ల నిర్మాణం కారణంగా వ్యవసాయ భూములు క్రమంగా కాంక్రీట్ అడవులుగా మారుతున్నాయి. ఫలితంగా సాగుభూమి విస్తీర్ణం తగ్గుతోంది. ఆహార ఉత్పత్తిపై దీర్ఘకాల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పట్టణీకరణ ప్రభావం అత్యంతగా కనిపిస్తున్న రంగం నీటి వనరులు. పెరుగుతున్న జనాభా అవసరాల కారణంగా భూగర్భ జలాల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. అనేక నగరాల్లో నీటి మట్టాలు ఏటా దిగజారుతున్నాయి. చెరువులు, కుంటలు, వాగులు ఆక్రమణలకు గురికావడంతో సహజ నీటి నిల్వ సామర్థ్యం క్షీణిస్తోంది. వర్షాలు కురిసినా నీరు నిల్వ కాకపోవడం మరో సమస్యగా మారింది. పచ్చదనం తగ్గిపోవడం పట్టణాల ముందు నిలిచిన మరో ప్రధాన సవాలు. రహదారుల విస్తరణ, నిర్మాణ ప్రాజెక్టుల కారణంగా వేలాది చెట్లు నరికి వేయబడుతున్నాయి. ఫలితంగా నగరాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వేసవికాలంలో వేడి తీవ్రత అధికమవుతోంది. గాలి నాణ్యత కూడా క్షీణిస్తోంది. ప్రజల ఆరోగ్యంపై దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. పారిశ్రామిక విస్తరణ, వాహనాల సంఖ్య పెరుగుదలతో కాలుష్య సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం, నీటి కాలుష్యం నగర జీవన నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. పట్టణాల్లో వ్యర్థాల నిర్వహణ కూడా పెద్ద సవాలుగా మారింది. జనాభా పెరుగుదలతో చెత్త ఉత్పత్తి విపరీతంగా పెరుగుతోంది. సరైన నిర్వహణ లేకపోతే చెత్త కుప్పలు పర్యావరణానికి ముప్పుగా మారుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు నేల, నీటి వనరులను కలుషితం చేస్తున్నాయి. ఈ పరిస్థితి జీవవైవిధ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోంది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబై, ఢిల్లీ వంటి మహానగరాలు ప్రస్తుతం ఇదే సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఒకవైపు జనాభా పెరుగుతుండగా మరోవైపు వనరుల లభ్యత తగ్గుతోంది. తాగునీటి సరఫరా, ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం, గృహ అవసరాలు వంటి సమస్యలు మరింత క్లిష్టంగా మారుతున్నాయి. భవిష్యత్‌లో ఈ ఒత్తిడి మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. పట్టణాభివృద్ధి ప్రణాళికల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. చెరువుల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ వ్యవస్థలు, పచ్చని ప్రదేశాల అభివృద్ధి, భూగర్భ జలాల పునరుద్ధరణ వంటి చర్యలు అత్యవసరంగా మారాయి. నగరాల విస్తరణతో పాటు ప్రకృతి వనరుల రక్షణకు సమాన ప్రాధాన్యం కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాంకేతికత కూడా ఈ సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించగలదు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, నీటి వినియోగ పర్యవేక్షణ వ్యవస్థలు, సౌరశక్తి వినియోగం, వ్యర్థాల పునర్వినియోగం వంటి చర్యలు వనరుల వినియోగాన్ని సమర్థవంతంగా మార్చగలవు. ఆధునిక నగరాల నిర్మాణంలో పర్యావరణ అనుకూల విధానాలు అనివార్యంగా మారుతున్నాయి. అభివృద్ధి అవసరం ఎంత ముఖ్యమో, సహజ వనరుల సంరక్షణ కూడా అంతే ముఖ్యమైనది. పట్టణీకరణను పూర్తిగా ఆపడం సాధ్యం కాదు. అయితే ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ద్వారా వనరులను కాపాడుకోవచ్చు. భూమి, నీరు, పచ్చదనం, పరిశుభ్రమైన గాలి వంటి ప్రకృతి సంపదలను రక్షించగలిగితేనే నగరాలు భవిష్యత్ తరాలకు నివాసయోగ్యంగా నిలుస్తాయి. సమతుల అభివృద్ధి ద్వారానే అభివృద్ధి లక్ష్యాలు, పర్యావరణ పరిరక్షణ రెండింటినీ సాధించడం సాధ్యమవుతుంది.



# గొర్రెల కాపరులకు న్యాయం చేయాలని బీసీ సంఘాల ధర్నా

మెదటి పేజీ తరువాయి



కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ వర్గాలపై దాడులను సహించబోమని హెచ్చరించారు. బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# కేంద్ర మంత్రితో పవన్ కళ్యాణ్ కీలక భేటీ


మెదటి పేజీ తరువాయి



ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. మ్యాజిక్ డ్రెయిన్స్ నిర్మాణాన్ని తన నియోజకవర్గంలో కూడా ప్రారంభించాలని అది , కారులను ఆదేశించినట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సోషల్ ఆడిట్‌ను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నందుకు పవన్ కళ్యాణ్‌ను కేంద్ర మంత్రి అభినందించారు. ప్రజా నిధుల వినియోగంలో జవాబుదారీతనం, పారదర్శకతకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని కొనియాడారు. ఈ సందర్భంగా జూలై 1న ప్రారంభం కానున్న వీబీజీ రాంజీ పథకం జాతీయ స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించాలని పవన్ కళ్యాణ్ కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కేంద్ర మంత్రికి ఆహ్వానం అందజేశారు. అలాగే 2006లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనంతపురం జిల్లా నుంచి ప్రారంభమైన విషయాన్ని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. గ్రామీణాభివృద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న ప్రత్యేక గుర్తింపును ప్రస్తావిస్తూ జాతీయ కార్యక్రమాలకు రాష్ట్రాన్ని వేదికగా ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేశారు. పవన్ కళ్యాణ్ వినతిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, వీబీజీ రాంజీ పథకం జాతీయ స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించేందుకు అంగీకరించారు. అలాగే ఆ కార్యక్రమానికి స్వయంగా హాజరవుతానని హామీ ఇచ్చినట్లు వెల్లడైంది.

# సింగపూర్‌లో 'సీబీఎన్ ఏ 361 డిగ్రీస్' పుస్తకావిష్కరణ

మెదటి పేజీ తరువాయి




భవిష్యత్ అవసరాలను ముందుగానే గుర్తించి రూపొందించిన అభివృద్ధి ప్రణాళికలను ఈ పుస్తకంలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత నాయకులు, సింగపూర్ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ, న్యూజిలాండ్ మాజీ ప్రధాని జెసిందా ఆర్డెర్న్‌ల తరహాలోనే చంద్రబాబు నాయుడు కూడా దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంటారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఆయన పనిచేస్తున్నారని, ముఖ్యంగా అమరావతి రాజధాని నిర్మాణంపై చూపుతున్న చొరవ, విజన్‌కు ఈ పుస్తకం అద్దం పడుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి, పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణ, డిజిటల్ పరిపాలన, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై చంద్రబాబు చేపట్టిన కార్యక్రమాలను పుస్తకంలో విశ్లేషించినట్లు తెలిపారు. ఆయన నిర్ణయాల వెనుక ఉన్న ఆలోచన విధానం, వ్యూహాత్మక ప్రణాళికలు, అమలు తీరును వివరిస్తూ ఈ గ్రంథాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. ఏపీ రెరా మాజీ చైర్మన్ రామనాథ్ వివిధ సందర్భాల్లో వ్యక్తం చేసిన అభిప్రాయాలను కూడా పుస్తకంలో పొందుపరిచినట్లు కార్యక్రమంలో వెల్లడించారు. సాధారణ ప్రజలకు, రాజకీయ విశ్లేషకులకు, పరిపాలనపై ఆసక్తి ఉన్న వారికి ఉపయోగపడే పలు ఆసక్తికర అంశాలు ఇందులో ఉన్నాయని చెప్పారు. బాహ్య ప్రపంచానికి పెద్దగా తెలియని కొన్ని కీలక విషయాలను కూడా పుస్తకంలో వివరించినట్లు తెలిపారు. పుస్తకావిష్కరణ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రచయిత శాఖమూరు శ్రీనివాస ప్రసాద్, అనువాదకుడు కేవీ సత్యనారాయణలను అభినందించారు. సమాజానికి ఉపయోగపడే, నాయకత్వ లక్షణాలను పరిచయం చేసే ఇటువంటి పుస్తకాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. జ్ఞానం, అనుభవాలను భావితరాలకు అందించడంలో రచయితల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగపూర్‌లోని భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే, రాష్ట్ర మంత్రి పి. నారాయణ, కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రవాస తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు. సింగపూర్‌లో తెలుగు సాహిత్యం, సంస్కృతి, నాయకత్వ చర్చలకు వేదికగా ఈ కార్యక్రమం నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ప్రవాస భారతీయుల సమక్షంలో జరిగిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం విశేష ఆదరణ పొందింది. చంద్రబాబు నాయుడు పరిపాలనా దృష్టికోణం, అభివృద్ధి ఆలోచనలను ప్రపంచ వేదికపై పరిచయం చేసే ప్రయత్నంగా ఈ గ్రంథం నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, నాయకత్వంపై అంతర్జాతీయ స్థాయిలో చర్చలు జరగడం ఆనందదాయకమని పాల్గొన్నవారు పేర్కొన్నారు.


# హోంమంత్రి అనితకు ఎమ్మెల్యే శ్రావణి మద్దతు

మెదటి పేజీ తరువాయి



విజయాలు మహిళా సాధికారతకు నిదర్శనమని పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తులు రాజకీయ ప్రయోజనాల కోసం హోంమంత్రి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దిగజారుడు వ్యాఖ్యలతో ఆమె స్థైర్యాన్ని దెబ్బతీయాలన్న ప్రయత్నాలు ఫలించవని స్పష్టం చేశారు. హోంమంత్రి అనితకు ప్రజల ఆశీస్సులు, పార్టీ శ్రేణుల మద్దతు పుష్కలంగా ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎలాంటి విమర్శలనైనా ధైర్యంగా ఎదుర్కొనే సత్తా ఆమెకు ఉందని పేర్కొన్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమాజం ఆమోదించదని, అలాంటి వారిని ప్రజలే తగిన రీతిలో గుణపాఠం చెబుతారని అన్నారు. మహిళా గౌరవాన్ని కించపరిచే చర్యలను ఖండించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. హోంమంత్రి అనితకు తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని, మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పష్టం చేశారు.


# వ్యవసాయానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జూన్ 16 (మనప్రజాప్రతినిధి): రైతులకు విత్తనాల సరఫరా నుంచి పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాకాలం, ఖరీఫ్ సీజన్ సన్నాహకాలపై ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన కీలక సూచనలు చేశారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేముల నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. పంటలు వేసిన దశ నుంచే రైతుల వివరాలు, పంటల విస్తీర్ణం, దిగుబడి అంచనాలు, కొనుగోళ్ల వరకు ప్రతి అంశంపై వ్యవసాయ శాఖకు పూర్తి సమాచారం ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా వచ్చే సీజన్ నుంచే ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రత్యేక ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీలో వ్యవసాయ శాఖ డైరెక్టర్, పౌర సరఫరాల సంస్థ ఎండీ, ప్రణాళికా విభాగం కార్యదర్శి సభ్యులుగా ఉంటారని తెలిపారు. విత్తనాల పంపిణీ, రైతుల నమోదు, పంటల రికార్డులు, ఉత్పత్తి అంచనాలు, ధాన్యం కొనుగోళ్ల వరకు అన్ని దశలను కమిటీ పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలనతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి గ్రామంలో ఏ రైతు ఏ పంట సాగు చేస్తున్నాడనే సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు ప్రభుత్వం బోనస్ ఇస్తున్నందున ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలను సబ్సిడీపై అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతు వేదికల్లోనే విత్తనాలు,

# కేంద్ర జలశక్తి మంత్రితో పవన్ కళ్యాణ్ భేటీ

మెదటి పేజీ తరువాయి



సహకారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. జల్ జీవన్ మిషన్ సహా పలు కీలక పథకాల అమలులో పూర్తి మద్దతు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఇరు నేతలు ఈ సందర్భంగా ప్రస్తావించారు.

# అనుమతులు లేకుండా ప్రైవేట్ స్కూల్స్



మెదక్ జిల్లానిజాంపేట్(మనప్రజాప్రతినిధి): మండలం విజనరీ లెర్నింగ్ ప్రైవేట్ స్కూల్ పర్మిషన్ లేదు యు ఎస్ ఎఫ్ ఐ పట్టించుకోని మండల విద్య అధికారికలెక్టర్ మేడానికి విన్నపించిన జగన్ యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ నిజాంపేట్ మండల కేంద్రంలో వున్న విజనరీ లెర్నింగ్ ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మెడానికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ........ మెదక్ జిల్లాలో అనుమతులు లేకుండా ప్రైవేట్ స్కూల్స్ నడుస్తున్నాయని మండల ఎంఇఓ లు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు ఫిట్నెస్ లేకుండా ఫైర్ సేఫ్టీ భద్రత ప్రమాణాలు లేకుండా స్కూల్ బస్సులు నడుస్తున్నాయని ఆయన తెలియజేశారు నిజాంపేట్ మండల కేంద్రంలో విజనరీ లెర్నింగ్ ప్రైవేట్ స్కూల్ యజమాన్యం ప్లాంప్లెట్స్ లో మాత్రం అందాకారంగా సృష్టించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రచారం చేస్తున్నారు కానీ నిజానికి ఇంకా రిప్లై రో ఉందని నిర్మాణంలో ఉన్న స్కూలుకు పర్మిషన్ ఎంఈఓ ఎలా ఇచ్చారని ఆయన మండిపడ్డారు కావున ఆ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు తెలియజేశారు లేని పక్షంలో అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.

# అక్షరాభ్యాసంతో చిన్నారుల విద్యా ప్రస్థానం ప్రారంభం




మన ప్రజాప్రతినిది, తెలుగు దినపత్రిక కంగ్టి మండలం నాగుర్ కే పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాస వేడుక నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఏ. రవీందర్, ఉపాధ్యాయులు, AAPC చైర్మన్ మహానంద, సర్పంచ్ చందు పాల్గొన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. ఐదేళు నిండిన పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.అక్షరాభ్యాసంతో చిన్నారుల విద్యా ప్రస్థానం ప్రారంభం కంగ్టి మండలం నాగుర్ కే పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాస వేడుక నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఏ. రవీందర్, ఉపాధ్యాయులు,ఞూరాజ చైర్మన్ మహానంద, సర్పంచ్ చందు పాల్గొన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. ఐదేళ్లు నిండిన పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# చేర్యాల సాంఘిక సంక్షేమ పాఠశాల లో ఉన్న సమస్యల పరిష్కరించాలని

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## జనగామ నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.చేర్యాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో గత పదిహేను సంవత్సరాల నుండి జిల్లా కోఆర్డినేటర్ ఆఫీస్ ఉన్నది.డిసిఓ పాయింట్ ను స్కూలులో రెగ్యులర్ ప్రిన్సిపల్ లేనందున ఇక్కడినుండి సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లో రామక్కపేట మండలంలోనీ గురుకుల విద్యాలయంలోకి మార్చినారు.దీనివల్ల చేర్యాల ప్రాంత విద్యార్థులకు పేరెంట్స్ కు చాలా ఇబ్బందులు అవుతున్నాయి.వెంటనే డి సి ఓ పాయింట్ మరియు చేర్యాలకు గురుకుల విద్యాలయం రెగ్యులర్ ప్రిన్సిపల్ కావాలని అడగగానే వెంటనే జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,సూచనతో సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ ని కలిసిన జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగంరెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు,పేరెంట్స్ కమిటీ రాష్ట్ర చైర్మన్ బుట్టి బిక్షపతి,చింతల మల్లేశం. మంత్రికి వివరాలను అన్ని తెలియపరచి రెగ్యులర్ డి సి ఓ పాయింటును కొనసాగించాలని మంత్రి ని అడగగానే వెంటనే స్పందించి అధికారులకు ఫోన్ చేసి వెంటనే ఆదేశాలు ఇవ్వడం జరిగింది.సమస్యను వెంటనే పరిష్కరించిన మంత్రికి మరియు కొమ్మూరి కి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత






మన ప్రజాప్రతినిధి దినపత్రిక, బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజక ˇవర్గం. కొలనుపాక శివారు వాగు నుండి బొందు గుల గ్రామానికి అక్రమంగా, ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, వాటికి ఎస్కార్ట్‌గా వచ్చిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్ సైకిల్‌ను బచ్చన్నపేట ఎస్సై శ్రీకాంత్,పోలీస్ సిబ్బంది తో కలసి నారాయణపురం గ్రామంలో స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ కొలనుపాక గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని మరియు ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేయబడిందని,అక్రమ ఇసుక తవ్వకాలు,నిల్వలు మరియు రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసు శాఖకు తెలియజేయవలసిందిగా ఈ సందర్భంగా మండల ప్రజలకు ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ




మన ప్రజాప్రతినిది, తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్బాధితులకు వేగవంతమైన సేవలుబాధితుల ఇండ్లకు వెళ్లి కేసులు నమోదు చేస్తున్నాము.సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్సూర్యాపేట, జూన్ 16, 2026సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ బుధవారం రోజు సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, మరియు ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు ఆదేశాలు చేశారు. బాధితులకు ప్రజలకు వేగవంతమైన పోలీస్ సేవలు అందిస్తున్నాము సంఘటనలపై సమాచారం అందుకున్న వెంటనే బాధితుల ఇళ్లకు వెళ్లి ఫిర్యాదులు స్వీకరించి కేసులు నమోదు చేస్తున్నామని ఎస్పీ అన్నారు. అర్ధరాత్రి వేళ గ్రామాలలో రాత్రి బీట్ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ సిబ్బంది సంచరిస్తూ ప్రజలకు ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తున్నారని తెలిపారు. వివిధ సమస్యలపై ఫిర్యాదులు చేయడానికి వచ్చిన బాధితులతో మాట్లాడి మరి సమస్యలు అడిగి తెలుసుకున్నారు సమస్యలపై సిబ్బంది వేగంగా స్పందించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ సందర్శించిన సందర్భంగా పోలీసు విధులపై సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని త్వరితగతిన స్పందించి న్యాయం చేయాలని అన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై అత్యంత వేగంగా స్పందించాలని, ముఖ్యంగా సంఘటనల గురించి సమాచారం అందిన వెంటనే బాధితుల వద్దకు వెళ్లి, వారి నివాసాల నుండే ఫిర్యాదులు స్వీకరించి, అక్కడి నుండే కేసులు నమోదు చేసే విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాను కఠినంగా నిరోధించాలని ఆదేశించారు. జాతీయ రహదారిపై భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు మరియు గంజాయి నిర్మూలనపై ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పించాలని ఎస్పీ పేర్కొన్నారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తూ, వాటి ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. రాత్రి సమయంలో విధుల్లో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పూర్తిస్థాయిలో భద్రత, రక్షణ కల్పించాలని ఆదేశించారు.విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు చేరువలో ఉంటూ మెరుగైన పోలీసింగ్ అందించాలని తెలిపారు.ఎస్పీతో పాటు సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు




# డ్వాక్రా మహిళా సంఘాల డబ్బులు మాయం చేసిన దానంపల్లి సిఏ


మనప్రజాప్రతినిధిదినపత్రిక,చేర్యాల,జనగామనియోజకవర్గం:జరగామ నియోజకవర్గం.డ్వాక్రా మహిళ సంఘాలలో సుమారు కోటి రూపాయల మేర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ డ్వాక్రా మహిళలు చేర్యాల ఎస్ బి ఐ బ్యాంక్ ఎదుట ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసనకు దిగారు...బాధిత మహిళలు తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల మండలం దానంపల్లి గ్రామానికి చెందిన సిఏ మమత గ్రామంలోనీ డ్వాక్రా మహిళా సంఘాలను నిర్వహిస్తూ సభ్యులకు తెలియకుండా ఒక్కో గ్రూపులో లక్షల రూపాయలు అక్రమాలకు పాల్పడినట్లు తెలిపారు...ఒక్కో గ్రూపులలో సభ్యులు తీసుకున్న అప్పు తిరిగి చెల్లించినప్పటికీ ఇంకా లక్షల రూపాయల అప్పు ఉందని బ్యాంక్ అధికారులు తెలిపారని ఆవేదన వ్యక్తం చేశారు...తాము తీసుకున్న పదిలక్షల రుణాన్ని విడతల వారిగా చెల్లించినప్పటికీ ఇంకా పదిహేను లక్షల అప్పు ఉండడం ఏంటని ఒక గ్రూప్ సభ్యులు సిఏ మమతను అడగగా స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు... గ్రామంలోనీ పలు డ్వాక్రా మహిళ సంఘాలలో సుమారు కోటి రూపాయల మేర అవకతవకలు జరిగాయని, వీటిలో బ్యాంక్ మేనేజర్ హస్తం కూడా ఉందని ఆరోపించారు...ఇప్పటికైనా బ్యాంక్ మేనేజర్,జిల్లా అధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధిత డ్వాక్రా గ్రూపు మహిళలు




# గ్రామ ప్రజలందరికీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు మెండుగా ఉండాలి

## జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజే శ్వర్ రెడ్డి, మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి,అమ్మవారిని దర్శించుకుని ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ..గ్రామ ప్రజలందరికీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు మెండుగా ఉండాలని,ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతోఉండాలని ఆకాంక్షించారు.



# గవర్నమెంట్ స్కూల్లో పిల్లలను చేర్పించాలి





మనప్రజాప్రతినిధి దినపత్రిక, మద్దూరు, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. మద్దూరు మండలం, మర్మాముల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించుట కొరకై గ్రామంలోని ఇంటింటికి వెళ్లి విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఉచిత పుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫార్మ్స్, షూస్, అల్పాహారం, మధ్యాహ్న భోజనం వివిధ పథకాలను వారికి తెలియజేస్తూ గ్రామంలో గల సుమారు యాభై మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులను గ్రామ సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ గౌడ్, కలవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మర్మాముల స్కూల్ హెచ్ఎం భాస్కర్, ఉపాధ్యాయురాలు వనజ మరియు సలకాపూర్ స్కూల్ హెచ్ఎం రేష్మ సౌకత్, ఉపాధ్యాయులు చంద్రయ్య,హనుమారెడ్డి,యాదగిరి,శారద, రాధాకృష్ణ,కరుణాకర్ పాల్గొన్నారు

# రైతుల కన్నీళ్లపై ....
# కాంగ్రెస్ పాలన సాగుతోంది...!




మన ప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల,జనగామ నియోజకవర్గం జనగామ నియోజకవర్గం:చేర్యాల పట్టణ కేంద్రంలోని రేణుక గార్డెన్లో ఏర్పాటు చేసిన చేర్యాల పట్టణం, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూలిమిట్ట మండలాలకు చెందిన లబ్ధిదారుల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి జన గామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి,మంగళవారం ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా పదకొండు లక్షల అరవై ఆరు వేల విలు వైన యాభైఐదు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు,కేంద్ర ఎన్నికల సంఘం చేపట్ట నున్న ఎస్ఐఆర్ ప్రక్రియ,బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై విస్తృతంగా మాట్లాడారు.గత రెండు నెలలుగా రాష్ట్రంలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.వడ్ల కొనుగోలు ప్రక్రియలో గన్నీ బ్యాగుల కొరత, ధాన్యం తరలింపు నకు లారీల లభ్యత లేకపోవడం వంటి సమస్యలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.లారీలు అందుబాటులో లేక రైతులు సొంతంగా ట్రాక్టర్లలో ధాన్యాన్ని తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదు.కానీ రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతాంగాన్ని రోడ్డున పడేసి అగచాట్లకు గురిచేస్తున్నారని విమర్శించారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజూ తహసీల్దార్లు,ఆర్డీవో లు, ఎంపీడీవోలు,కలెక్టర్లకు ఫోన్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.చేర్యాల ప్రాంతంలోని రైస్ మిల్లులు వడ్లు తీసుకోకపోవడంతో చివరకు ధాన్యాన్ని చేర్యాల మార్కెట్ కమిటీలో నిల్వ చేయాల్సి వచ్చింది. ఇంతలా రైతులను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం గతంలో లేదు.కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో సాగునీరు,ఇరవై నాలుగు గంటల ఉచిత విద్యుత్,సకాలంలో యూరియా,విత్తనాల సరఫరా వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చామని గుర్తుచేశారు.వానాకాలానికి ముందే ఎత్తిపోతల పథకాల వద్ద మోటార్లు,కాలువల మరమ్మతులు చేపట్టడంతో పాటు ఉపాధి హామీ నిధులను కూడా వినియోగించామని చెప్పారు.పంట చేతికొచ్చిన తర్వాత కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశామని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా చేర్యాలలో గులాబీ జెండా ఎగిరిందని,కాంగ్రెస్కు ఓటు వేసి మోసపోయామని రైతులు ప్రస్తుతం గోసపడుతున్నారు.కేంద్ర ప్రభుత్వం జూన్ 25 నుంచి చేపట్టనున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ పేరుతో ఓట్ల తొలగింపుకు పెద్ద కుట్ర జరుగుతోందని పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు.డూప్లికేట్ ఓట్లు,మరణించిన వారి పేర్ల తొలగింపే లక్ష్యమని చెబుతున్నప్పటికీ,ఎన్నికల సంఘం బీజేపీ చేతిలో పావుగా మారిందని విమ ర్శించారు.బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను లక్ష్యంగా చేసుకుని ఓట్ల తొలగింపు ప్రక్రియ సాగుతోందని ఆరోపించారు.ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో లక్షలాది ఓట్లు తొలగిం చబడ్డాయని, ఒక్కో నియోజకవర్గంలో డేబై వేల నుంచి లక్ష వరకు ఓట్లు మాయమయ్యాయని పేర్కొన్నారు. ముస్లింలు,వలస కార్మికులు, హైదరాబాద్లో నివసిస్తూ గ్రామాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి ఓట్ల తొలగింపు నకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఈ డిజిటల్ విధానంలో జరిగే ప్రక్రియపై పార్టీ నాయకులు, కార్యక ర్తలు అప్రమత్తంగా ఉండి అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడాలని సూచించారు.ప్రతి బూత్లో ఇద్దరు చొప్పున క్రియాశీలక కార్యకర్తలను గుర్తించి వారికి సభ్యత్వ నమోదు,ఓటర్ల జాబితా పరిశీలనపై పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని తెలిపారు.అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉంది.రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.పార్టీపై ప్రేమ ఉన్న ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని సభ్యత్వ నమో దు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రస్తుతం బీఆర్ఎ స్ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు.అనంతరం గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు ఎదురైతే ప్రభుత్వ ఆసుప త్రులను ఆశ్రయించాలని సూచించారు. అవసరమైతే నీలిమ హాస్పిటల్ సేవలను కూడా వినియోగించుకోవాలని తెలిపారు.నీలిమ హాస్పిటల్ ద్వారా డిసెంబర్ 2023 నుంచి ఇప్పటివరకు వేలాది మందికి వైద్య సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# పేదల ఆరోగ్యమే నా ప్రాధాన్యత..!

-ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం
-జనగామలోనే అత్యధిక సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
-నీలిమ హాస్పిటల్ ద్వారా వేలాదిమందికి ఉచిత వైద్య సేవలు
-నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి వెనుకడుగు లేదు
-ఆరోగ్య సమస్యలుంటే ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించండి
-అవసరమైతే నీలిమ హాస్పిటల్ సేవలు వినియోగించుకోండి
-చేర్యాలలో లబ్ధిదారులకు రూ.11.66 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
-జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి








మనప్రజా ప్రతినిది , దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం.పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి,అన్నారు.చేర్యాల పట్టణ కేంద్రంలోని రేణుక గార్డెన్లో మంగళవారం నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చేర్యాల పట్టణంతో పాటు చేర్యాల,కొము రవెల్లి,మద్దూరు,దూలిమిట్ట మండ లాలకు చెందిన లబ్ధిదారులకు పదకొండు లక్షల అరవై ఆరు వేల విలువైన యాభైఐదు,సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ...రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన నియోజక వర్గంగా జనగామనే అని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించేందు కు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందని,గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ముందు గా ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించాలని సూచించారు. అవసరమైన పరిస్థితుల్లో తమ నీలిమ హాస్పిటల్ సేవలను కూడా వినియోగించుకోవచ్చని అన్నారు. డిసెంబర్ 2023 నుంచి నీలిమ హాస్పిటల్ ద్వారా వేలాది మంది నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాం.జనగామ నియోజకవర్గ అభివృద్ధి,ప్రజా సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉం టూ,ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఉపసర్పంచ్ ల ఫోరం మండలాధ్యక్షుడిగా బంగారిగల్ల కిరణ్



మనప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. చేర్యాల మండల ఉపసర్పంచ్ ల ఫోరం మండలాధ్యక్షుడిగా బంగారిగల్ల కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.దీనికి సంబంధించి తీర్మాన పత్రాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆయనకు మంగళవారం చేర్యాల లో అందచేశారు.ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ..సిద్ధిపేట జిల్లాలోనే చిన్న వయస్కుడిగా కిరణ్ ఫోరం అధ్యక్షుడు అవడం అభినంద నీయమని, ప్రజల శ్రేయస్సు కోసం పని చేయాలని సూచించాడు. కిరణ్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న పదహారు గ్రామాల ఉపసర్పంచ్ లకు రుణపడి ఉంటానన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే పల్లా చేతుల మీదుగా ఈ బాధ్యతను తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు..ఉపసర్పంచ్ ల ఫోరం కమిటీఅధ్యక్షుడు:బంగారిగాళ్ల కిరణ్ కుమార్,గౌరవ అధ్యక్షుడు.బైకని కమలాకర్,ఉపాధ్యక్షులు మాచర్ల మోహన్ రెడ్డి,ప్రధానకార్యదర్శి. జంగ సురేందర్,కార్యవర్గ సభ్యులు.మంతపురి భూమయ్య గౌడ్,మేర్గోజు నవీన్ కుమార్,ఆవుల సందీప్ కుమార్,పోలోజు రాజా బాబు.

# ఇల్లంతకుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పనులు చివరి దశకు




మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 16 జూన్ :ఇల్లంతకుంట మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పనులు దాదాపుగా పూర్తయ్యాయని తహసీల్దార్ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రహీంఖాన్పేట,దాచారం, అనంతగిరి, పెద్దలింగాపూర్ కేంద్రాల పనులు రెండు మూడు రోజుల్లో పూర్తవుతాయన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బంది పడవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొండి
## పెండింగ్ కేసులు పరిష్కరించుకోండి
## ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్




మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 16 జూన్ :ఇల్లంతకుంట మండల ప్రజలు ఈ నెల 20న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ పిలుపునిచ్చారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమయం, ఖర్చు ఆదా చేసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారానికి సంబంధిత పక్షాలు సహకరించాలని కోరారు.రాజీ పడ దగిన కేసులకు ఇరువర్గాల పరస్పర అంగీకారంతో క్రిమినల్ కంపోండబుల్ కేసులు,సివిల్ వివాదాలు,ఆస్తి విభజన కేసులు,కుటుంబ, నిర్వహణ కేసులు,వైవాహిక వివాదాలు,బ్యాంకు రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం కేసులు,చెక్ బౌన్స్ కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,చిన్నచిన్న పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడ దగిన కేసులు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు.

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఐఏఎస్ కి హృదయపూర్వక అభినందనలు



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్‌గా విధులు స్వీకరించి విజయవంతంగా రెండేళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా తేజస్ నందలాల్ పవార్, ఐఏఎస్ నీ తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం సూర్యాపేట జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలసి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే జానీమియా, దున్న శ్యామ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పాలకు అనుగుణంగా, అలాగే జిల్లా మంత్రి శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో సూర్యాపేట జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పరిపాలన, మౌలిక వసతుల కల్పన మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు కలెక్టర్ విశేష కృషి చేశారనీ తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారంలో చొరవ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో అంకితభావం, పరిపాలనలో సమర్థ నాయకత్వంతో జిల్లా ప్రజల మన్ననలు పొందిన కలెక్టర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజాసేవలో మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాయిని ఆకాష్ వర్మ, డి బాలు, రాంబాబు, అల్లి సతీష్ వెంకటేశ్వర్లు, ఆదిమల్ల శ్రీనివాస్ నందిపాటి రవి, పోకల శ్రీనివాస్ మత్స్యగిరి మరియు కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొని కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సూర్యాపేట జిల్లా

## పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు,పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి





మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్‌బడిబాట కార్యక్రమాన్ని సమంవంతంగా నిర్వహించాలి నాణ్యమైన బోధనతో విద్యార్థులు డ్రాపౌట్స్ లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్‌ఖమ్మం/సింగరేణి, పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారి విద్యకు దూరం కాకుండా బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ ప్రక్రియను సమీక్షించి, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి, బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని గుర్తించి పాఠశాలల్లో నమోదు చేయాలని తెలిపారు. ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు.పాఠశాల వంటగది, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆరోగ్య సేవల అమలుపై ఆరా తీశారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని, పిల్లలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సింగరేణి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 16,:చేగుంట మండల పరిధిలోని జైత్రం తండా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సుభాష్ నాయక్ అధ్వర్యంలోనిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంగళవారం విశేషస్పందన లభించింది. చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆస్పత్రి వైద్య సిబ్బంది వైద్య శిబిరానికి హజరైనగ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణి చేశారు. ఆరోగ్యమే ఆసలైన సంపదనే స్పృహతో, ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్టు సి హెచ్ ఓ అనిషోద్దిన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నాగమల్లేశ్వరి, ప్రమీల, ల్యాబ్ టెక్నీషియన్ శేఖర్,వార్డు సభ్యులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 16:చేగుంట మండల కేంద్రంలోని 33 కేవీ ఫీడర్ మరమ్మతులలో భాగంగా 11 కేవీ చందాయిపేట్, కసన్ పల్లి సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 7గంటల నుండి 11వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు చేగుంట విద్యుత్ శాఖ ఏఈ వెంకట్ అప్పారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని మక్కారాజ్ పేట్, చందాయిపేట్, కసన్పల్లి, గ్రామాల్లో అన్ని వ్యవసాయ,ఇండస్ట్రీయల్ విద్యుత్ వినియోగదారులకు సరఫరా నిలిప వేస్తున్నా మని పేర్కొన్నారు. ప్రజలు సహకరించని ఆయన కోరారు.

## తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల కళా ప్రదర్శన



మన ప్రజాప్రతినిధికొండపాక :మండల పరిధిలోని తిమ్మారెడ్డి పల్లి లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవి కుమార్ ఎడి / డీపీఆర్ఓ ఆదేశాల మేరకు తిమ్మారెడ్డిపల్లిలి గ్రామం లో కళా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో భాగంగా గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ తిమ్మారెడ్డి పల్లి గ్రామన్ని ఆదర్శవంతగా తీర్చిదిద్దాలని యువత మంచి మార్గంలో నడవాలని తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పిల్లిట్ల శ్యామ్ సుందర్ (టీం లీడర్), సనువాల కనకయ్య, గెంటే హరిప్రసాద్, తండ బిక్షపతి, పిన్నింటి రత్నం, పన్నీరు శ్రీనివాస్,ఎల్ల సిద్దులు, రాచపల్లి శైలజ, తదితరులు పాల్గొని తెలంగాణ సాంస్కృతిక సారధి సిద్దిపేట కళా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాల పరిష్కారానికి చర్యలు





మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఖమ్మంఅటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం డి.ఎఫ్.ఓ. అనూజ్ అగర్వాల్ లతో కలిసి అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి రెవెన్యూ, అటవీ భూమి సరిహద్దులలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్లు, శాఖలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో సీఏ ల్యాండ్స్ ముటేషన్స్, ఫారెస్ట్, రెవెన్యూ సరిహద్దుల వివాదాలు, ఆర్వోఎఫార్ పట్టాల భూముల సమస్యల గురించి క్షేత్రాధికారులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ సర్వే చేపట్టే ముందు అటవీ, రెవెన్యూ అధికారులు కూర్చొని గైడ్ లైన్స్ ఫ్రేమ్ చేసుకొని సర్వే చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆర్వోఎఫార్ పట్టాల భూములకు బోర్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. 2008, 2021-22 లలో పంపిణీ చేసిన ఆర్వోఎఫర్ లలో సమస్యలు క్షేత్రస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అటవీ సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని, కొత్తగా ఆక్రమణలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్వో సిహెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డిఓ శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ లు, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఉపేందర్ రెడ్డి



మనప్రజాప్రతినిధి//కూసుమంచి, జూన్ 16:కూసుమంచి మండలం నేలపట్ల గ్రామంలో ఇటీవల కాలంలో స్వర్గస్తులైన కీ. శే.ఎర్రబోయిన వీరాస్వామి కుటుంబాన్ని పాలేరు మాజీ శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

# బాధిత మహిళలకు అండగా 'భరోసా' కేంద్రాలు అడిషనల్ డీసీపీ రామానుజం




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంచిన్నారులపై హింసను అరికట్టడానికి, బాధిత మహిళలకు సమగ్ర సేవలను అందించడానికి 'భరోసా' కేంద్రాలు అత్యంత సమర్థవంతంగా పనిచేస్తూ... అండగా నిలుస్తున్నాయని అడిషనల్ డీసీపీ రామానుజం అన్నారు.హింస, లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, చిన్నారులకు భరోసా కేంద్రాల ద్వారా అందించే సహాయాన్ని, పునరావాస సేవలను బలోపేతం చేయడం కోసం వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయం కాన్ఫిరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులకు పలు మార్గదర్శకాలు అడిషనల్ డీసీపీ సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సమాజంలో దగా పడ్డ మహిళలకు అండగా నిలవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాల ద్వారా పోలీస్, వైద్య, న్యాయ,మానసిక కౌన్సెలింగ్ సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడంతో వేధింపులకు గురైన బాధితులకు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సంస్థ యొక్క ముఖ్య లక్ష్యమన్నారు.లైంగిక వేధింపులు, గృహ హింస గురైన మహిళలు, పిల్లలకు తక్షణ రక్షణ, న్యాయ, వైద్య, కౌన్సెలింగ్, పునరావాస సేవలను అందించడంలో భరోసా కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు.బాధితులకు చేయూతనిచ్చే ఈ సేవల సమర్థవంతమైన నిర్వహణకు గాన ు పోలీసు,రెవిన్యూ, వైద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ శాఖల తదితర అధికారులందరూ ఒకే ప్రాంగణంలో ఉండి బాధితులకు అవసరమైన అన్ని సేవలను సమన్వయంతో అందిస్తారన్నారన్నారు. పోలీస్ స్టేషన్, కోర్టుల వాతావరణానికి దూరంగా, బాధితులకు ఎలాంటి భయం లేకుండా సురక్షితమైన, గోప్యమైన వాతావరణంలో సాయం అందేలా చూస్తారన్నారు. బాధిత మహిళలు, పిల్లలకు అవసరమైన ప్రాథమిక వైద్య పరీక్షలు, చికిత్స అందించడంతో పాటు నిపుణులైన సైకాలజిస్టుల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించి మనోధైర్యాన్ని నింపుతారన్నారని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు నుండి కోర్టు విచారణ పూర్తయ్యే వరకు న్యాయ నిపుణులు ద్వారా బాధితులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించి న్యాయం జరిగేలా చూస్తారన్నారు. బాధితుల కోసం స్వల్పకాలిక ఆశ్రయం, చదువుకునే సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి శిక్షణ ద్వారా వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా తోడ్పాటును అందిస్తారన్నారు.సమావేశంలో ఐ సి పి ఎస్ అధికారులు, , చైల్డ్ లైన్ ప్రతినిధులు సి డబ్ల్యూ సి & జేజేబు సభ్యులు, సభ్యులు,డి ఎల్ ఎస్ ఎ ప్రతినిధులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు,ఎస్ ఇ ఆర్ పి ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, కౌన్సిలర్లు, దర్యాప్తు అధికారులు పాల్గొన్నారు.

# పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక Gardipalli-కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముగాస్తు రైతులను మోసం చేస్తోందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని,అలాగే యూరియా యాప్ ను తీసివేసి రైతులకు నేరుగా యూరియా ను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గరిడేపల్లి మండల తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహసిల్దార్ స్రవంతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వకపోగా, ఎరువుల ధరలను తమకు ఇష్టం వచ్చిన రీతిగా ప్రతి సంవత్సరం పెంచుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తోందని, రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో తాము నష్టపోతు వ్యవసాయం చేస్తున్నారని ఆయన అన్నారు. పెట్టుబడిదారులకు అంబానీ ఆదానీ ల లాంటి బిల్లియనీర్లకు వేల కోట్ల రూపాయల సబ్సిడీలను ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఇస్తున్న ఏరువుల ధరను ప్రతి సంవత్సరం కొంత సబ్సిడీ ఎత్తివేస్తూ,ధరలను పెంచడం ఏమాత్రం బావ్యంకాదని ఆయన అన్నారు. గతంలో యురియా కావాల్సి వచ్చినప్పుడు రైతులు ఎరువుల షాపుల వద్దకు వెళ్లి తెచ్చుకుని తమ పంట పొలాలకు వేసుకునే వారిని నేడు ఆ పరిస్థితి లేదని యాప్ లను ప్రవేశపెట్టి యాప్ ల ద్వారా యూరియాను సరఫరా చేయటం వలన రైతులకు ఆ టెక్నాలజీ తెలియక యూరియా తెచ్చుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే యూరియా యాప్ ను తీసేసి గతంలో మాదిరిగా యురియాను రైతులకు నేరుగా ఇవ్వాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,త్రిపురం సుధాకర్ రెడ్డి, యడ్ల అంజిరెడ్డి, ప్రతాని సైదులు,హుసేన్, రాచమళ్ళ వెంకన్న,జొన్నగడ్డ తిరపయ్య, ఈద ఆంజనేయులు,ఈద పవన్ తోకల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# చేపల పెంపకం పై శిక్షణ కార్యక్రమము రెండవ రోజు



మనప్రజాప్రతినిధి//కూసమంచి,జూన్16:మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంక్, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు మరియు మత్స్య రైతులకు జరుగుతున్న "బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు " అను 3రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 2వ రోజు విజయవంతంగా ముగిసింది. ఈకార్యక్రమంలో ఖమ్మం, నాగర్ కర్నూల్, రాజన్న సిరిసిల్ల మరియు సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు మరియు మత్స్యకారులు హాజరైనారు.ఖమ్మం జిల్లాలోని చేగుమ్మలో క్షేత్రస్థాయిలో ఉన్న బయో ఫ్లాక్ యూనిట్ ను, లక్ష్మీ ప్రియ సమీకృత చేపల పెంపకం, సిరిపురం, పాలేరు చెరువులోని పంజరాలలో చేపల పెంపకం, మత్స్య పరిశోధన స్థానం పాలేరు వారి ఆధీనంలో గల చైనీస్ సర్క్యులర్ హేచరి మరియు రాణి సమీకృత చేపల పెంపకం జుజ్జులరావుపేట ను మన తెలంగాణ మత్స్య రైతులు క్షేత్రస్థాయిలో సందర్శించి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.శ్రీ పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త గారు మాట్లాడుతూ..... బయోఫ్లాక్ విధానంలో వాడే వివిధ రకాల ప్రోబయోటిక్స్ మరియు వాటి ఉపయోగాల గురించి మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించారు. శ్రీ బి. బానోతు రవీందర్, మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ.... బయోఫ్లాక్ విధానంలో వాడే వివిధ రకాల ట్యాంకులలో నీటి ఘనపరిమాణం కొలుచుట గురించి, బయోఫ్లాక్ ప్రిపరేషన్ గురించి మరియు వివిధ రకాల చేపల స్టాకింగ్ డెన్సిటీ గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు.డాక్టర్ జి. గణేష్, కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు గారు మాట్లాడుతూ.... బయోఫ్లాక్ లో చేపల పెంపకంలో తీసుకోవలసిన మేలైన మేత యాజమాన్య పద్ధతుల గురించి తెలంగాణ మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు.

# పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంమారుతున్న పరిస్థితులు, కొత్త సవాళ్లకు అను గుణంగా అత్యున్నత ప్రమాణాలతో కూడిన పోలీసింగ్ పై దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఖమ్మం రూరల్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఫీల్డ్ విజిట్ చేయాలని, నేరాల నియంత్రణలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండాలన్నారు. విధి నిర్వహణలో జవాబుదారీతనం పెంపొందించాలన్నారు. నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, వంటి ప్రతికూల ధోరణులకు అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేశారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాలను అడ్డుకునేందుకు, సైబర్ నేరాలను అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పంటల సాగు కోసం విత్తనాలు కొనుగోలు చేస్తున్నారని,ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసే రైతులు నకిలీ విత్తనాల బారిన పడి నష్టపోకుండా వ్యవసాయ, రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులు సంయుక్తంగా నకిలీ విత్తనాలను కట్టడి చేయాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, జిల్లా సరిహద్దుల నుండి ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేయాలని అన్నారుచెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్లుగా గుర్తించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ లు, ఎస్సై లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గినందువల్ల దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక Penphad-అమెరికా ఇరాన్ శాంతి ఒప్పందం కుదరడంతో యుద్ధం విరమణ ప్రకటించడం వల్ల అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గాయని అందువల్ల తక్షణమే దేశములో పెట్రోలు గ్యాస్ డీజిల్ ధరలు తగ్గించి పేద ప్రజలపై మోపిన భారాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో... యుద్ధం పేరుతో లేదా ఆ వంకతో దేశంలో పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెంచి కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం పైశాచిక ఆనందం అనుభవించిందని ఇప్పుడు శాంతి ఒప్పందం అమలులోకి రావడం వల్ల క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గాయని మార్చిలో బ్యారల్ ధర 118 డాలర్లు ఉండగా నేడు 84 డాలర్లకు పడిపోయిందని అంటే దాదాపు 30 శాతం ధర తగ్గిందని ఇప్పుడు గాని కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచకపోతే ఆ ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాలకు తీరని ద్రోహం చేసిన ప్రభుత్వంగా చరిత్రలో మిగిలిపోతుందని 2014లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలుకొని ఈనాటి వరకు రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు 100 రకాల చర్యలు చేపట్టి భంగపడి దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాసి నల్ల చట్టాలను వాపస్ తీసుకున్న విషయాన్ని దేశ ప్రజలు ఇంకా మరిచిపోలేదని రైతులకు ద్రోహం వల్లనే 400 సీట్లు రావాల్సిన బిజెపికి 240 సీట్లు మాత్రమే వచ్చాయని భవిష్యత్తులో మరిన్ని సీట్లు తగ్గి ఆ ప్రభుత్వశీ అధికార కోల్పోతేనే ఈ దేశంలో సామాన్యుడి మనుగడ సాధ్యమవుతుందని అన్ని వర్గాల ప్రజలు బిజెపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్న విషయాన్ని ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీకి వస్తున్న స్పందన వల్ల అర్థమవుతుందని రాజస్థాన్లో ఒక రాజకీయ పార్టీ వాళ్ళు కాక్రోచ్ కార్యకర్తలపై నాయకులపై దాడి చేస్తే తిరిగి వాళ్ళు ప్రతిదాడి చేస్తే రోడ్ల వెంట పరుగులు పెట్టుకుంటూ వెళ్లారని ఇది దేశ ప్రజల గమనిస్తున్నారని ఇప్పటికైనా కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసిన విధంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించి నైతిక విలువలు కాపాడుకోవాలని ఆయన హితవు పలికారు